


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శనివారం SATURDAY 14.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 80 | వెల (Price) రూ.6.50 | పేజీలు: 14 Pages: 14


**ముహూర్తం:** శనివారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-19. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 8-42 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 8-32 వరకు. వర్జ్యం: రాత్రి 12-16 నుంచి రాత్రి 1-45 వరకు. రాహుకాలం: ఉదయం 9-08 నుంచి రాత్రి 10-39 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-04 నుంచి ఉదయం 7-42 వరకు. అమృతకాలం: పగలు 2-25 నుంచి పగలు 3-57 వరకు.



హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, కార్యకర్తలు బయటకు రాకుండా గేట్లు మూసి అడ్డుకుంటున్న పోలీసులు



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని అడ్డుకుంటున్న పోలీస్ అధికారులు



హరీశ్‌ను కలిసేందుకువచ్చిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు



గురువారం నాటి అరెస్టు సందర్భంగా భుజానికి గాయమైన హరీశ్‌రావు.. చికిత్స కోసం దవాఖానకు వెళ్లకుండా అడ్డుకుంటున్న నార్సింగ్ ఏసీపీ వెంకటరమణ

# తెలంగాణ హౌస్ అరెస్ట్

## సర్కారు అణచివేతల పర్వం.. బీఆర్ఎస్ నేతల నిర్బంధం

నిన్న బీఆర్ఎస్‌లో అంతర్గత గొడవగా చెప్పింద్రు.
నేడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ అంటున్నరు.
కౌశిక్ ఇంటికి హరీశ్, సొంతపార్టీ నేతలు వెళ్తే తప్పు!
గాంధీ ఇంటికి దానం, బొంతు వెళ్తే ఒప్పు!
దాన్నెవరూ ఆపరు! అదేందని అడగరు!

వందల సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీ ఇంటికాడ గుమికూడొచ్చు.
కానీ, బీఆర్ఎస్ నాయకులు తమ ఇంటి గడప దాటకూడదు!
కాంగ్రెసోళ్లు కాన్వాయ్ వేసుకుని ఎమ్మెల్యే ఇంటిపైకి దాడికి రావొచ్చు!
హరీశ్, తలసాని వంటి నేతలను కనీసం దవాఖానకైనా వెళ్లనివ్వరు!

బీఆర్ఎస్ అని చెప్పుకునే గాంధీ ఇంటికి కాంగ్రెస్ నేతలు రావొచ్చు.
'టిఫిన్ చేస్తందుకే వచ్చినం' అంటూ వెటకారమాడొచ్చు.
ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే చెప్పుకునే అదే గాంధీ ఇంటికి..
బీఆర్ఎస్ నేతలు రాకూడదు. వస్తే అరెస్టులు.. అక్రమ కేసులు!

బీఆర్ఎస్ నేతల ఆందోళన శాంతి భద్రతల సమస్య!
కాంగ్రెస్ నేతలు చేస్తే.. అది రాజకీయ ప్రతిస్పందన!
ఇదీ రేవంత్ సర్కారు ద్వంద్వనీతి!
ప్రజాస్వామిక విలువలకు పట్టిన దుర్గతి!!



రాష్ట్రంలో రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజులను గుర్తుకు తెచ్చాయి. సమైక్య నేతల పర్యటనలను అడ్డుకుంటామని తెలంగాణ సమాజం హెచ్చరికలు జారీ చేసినప్పుడు.. నెలకొన్న పరిస్థితులే తిరిగి కండ్ల ముందు కదలాడాయి. గురువారం నాటి హైటెన్షన్ ప్రతిఘటనతో వెనక్కితగ్గినట్టు కనిపించిన పోలీసులు.. ఏ ఒత్తిళ్లు పనిచేశాయోగానీ అర్ధరాత్రి నుంచే మళ్లీ అరెస్టులకు దిగారు. ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నాయకులను గృహనిర్బంధం చేశారు. పార్టీ ఆఫీసులచుట్టూ బలగాలను మోహరించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు మొదలుకొని సాధారణ కార్యకర్తల వరకూ ఎవరినీ పోలీసులు వదల్లేదు. దవాఖానకు వెళ్తామన్న విడిచిపెట్టలేదు. గులాబీ శ్రేణులపై నిర్బంధాన్ని ప్రయోగించిన పోలీసులే.. అధికార పార్టీ నేతలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. అరెకపూడి ఇంటికి కాంగ్రెస్ నేతలు వెళ్తేఎస్కార్ట్ ఇచ్చి మరీ రక్షణ కల్పించారు.

- రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే అరెస్టులు
- పార్టీ ఆఫీసుల చుట్టూ బలగాల మోహరింపు
- పలువురు ముఖ్య నేతలు ఇంట్లోనే నిర్బంధం
- దవాఖానలకూ వెళ్లనీయకుండా అడ్డగింత
- వెంట రావాలని హరీశ్ చెప్పినా ససేమిరా
- వరంగల్‌లో కార్యకర్తలు, పోలీసుల తోపులాట
- మరోవైపు దాడి చేసిన కాంగ్రెస్ నేతలకు స్వేచ్ఛ
- గాంధీ ఇంటికి కాంగ్రెస్ నేతలు దానం, బొంతు
- దగ్గరుండి మరీ భద్రత కల్పించిన పోలీసులు

హైదరాబాద్/సిటీబ్యూరో, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): అర్ధరాత్రి వేళ పోలీసుల బూట్ల చప్పుళ్లు.. చడీచప్పుడు కాకుండా తలుపుతట్టి.. తలుపు తీసి తీయకముందే ఎత్తుకెళ్లిపోవడం.. సర్కిల్ సాబ్ తీస్కరమ్మన్నడు... ఇంటి నుంచి కదలొద్దని ఆర్డర్.. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లారేవరకు తెలంగాణ అంతటా ఇవే ఫత్వాలు... బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే కాదు.. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు..మాజీ మంత్రులు అన్న తేడా లేమీలేవు. ఎక్కడివాళ్లక్కడ.. ఎవరింట్లో వాళ్లను కాలు తీసి కాలుపెట్టడానికి వీలు లేదన్నట్టే పోలీసులు వ్యవహించారు. మొత్తంగా తెలంగాణ హౌజ్ అరెస్ట్. దవాఖానకు పోవుడు లేదు.. మందుగోలీలు తెచ్చుకునుడు లేదు. అటున్న మనిషి ఇటు రావొద్దు..ఇటున్న మనిషి అటుపోవద్దు.. ఇదీ బీఆర్ఎస్‌పై పోలీసులు వ్యవహరించిన తీరు. గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ › 2వ పేజీలో

### ప్రశ్నించే గొంతుకపై దాడి!

- రెచ్చిపోతున్న కాంగ్రెస్ గూండాలు
- రాష్ట్రంలో ఫ్యాక్షన్ తరహా ఘటనలు
- బీఆర్ఎస్ లక్ష్యంగా భౌతిక దాడులు › 2

### ప్రభుత్వ ఒత్తిడిలో పోలీస్?

- వరుస వైఫల్యాలతో ఖాకీకి మకిలీ
- 'ప్రతిపక్షం' అరెస్టుకు పైనుంచి ప్రెషర్!
- కాంగ్రెసోళ్లు దాడి చేస్తే కేసుల్లేవ్! › 3
- గాంధీ-కౌశిక్ ఇష్యూతో తేటతెల్లం

### మీరు విసిరే రాళ్లు మాకు పునాదిరాళ్లు

- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఇప్పుడు గుర్తొచ్చిందా?
- శాంతిభద్రతల విఘాతానికి కారణం నువ్వే రేవంత్
- దాడిచేసిన వారికి ఎస్కార్ట్.. మాపై అరెస్టులా?
- పీఏసీ చైర్మన్‌ది ఎలక్షనా? సెలక్షనా? : హరీశ్ › 2

### రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- బీఆర్ఎస్ అంటే సీఎం రేవంత్‌కు వణుకెందుకు?
- గూండాలను వదిలి మా నేతలను అరెస్టు చేస్తరా?
- పార్టీ నేతలను బేషరతుగా విడిచిపెట్టాలి: కేటీఆర్ › 10

# సాగు భూములకే రైతు భరోసా

**పది ఎకరాల వరకే పెట్టుబడి సాయం**

**తెల్లకార్డులేని రైతులకు నెలాఖరులోగా మాఫీ**

**మంత్రి తుమ్మల**



ఉండవెల్లి, సెప్టెంబర్ 13 : సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో సాగు చేయని భూములకూ పెట్టుబడి సాయం అందించారని, కానీ కాంగ్రెస్ సర్కారు మాత్రం అలా చేయదని స్పష్టంచేశారు. రైతుబంధు పథకం పేరును రైతు భరోసాగా మారుస్తున్నట్టు ప్రకటించారు .అందుకనుగుణంగా మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు చేసి జిల్లాలో సమావేశాలు నిర్వహించి రైతులు, మేధావుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరిస్తామని చెప్పారు. త్వరలోనే రైతుభరోసా మార్గదర్శకాలు విడుదల చేసి › 11వ పేజీలో

## వరద నష్టం 10,032 కోట్లు

మున్నేరు రిటెయినింగ్ వాల్‌కు నిధులివ్వండి.. కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి › 11



# కేజ్రీవాల్ విడుదల

- సీబీఐ కేసులో బెయిల్ మంజూరు చేసిన సుప్రీం
- సచివాలయానికి వెళ్లొద్దు.. సంతకం చేయొద్దు
- కేసు గురించి బయట మాట్లాడొద్దని షరతులు
- సీబీఐ తీరుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు › 7
- 'పంజరంలో చిలక' భావనను తొలగించుకోవాలి
- ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే అరెస్టా?
- 22 నెలలుగా లేని తొందర అప్పుడే ఎందుకు?
- సుదీర్ఘంగా నిర్బంధించడం స్వేచ్ఛను హరించడమే
- ఈడీ కేసులో బెయిల్ వచ్చాక కస్టడీలో ఉంచడం అంటే న్యాయాన్ని అపహాస్యం చేయడమేనన్న కోర్టు
- అధినేతకు బెయిల్‌తో ఆప్ శ్రేణుల సంబరాలు

# నోటీసుల్లేకుండా కూలుస్తరా?

## అక్రమ నిర్మాణమైతే నిబంధనలు పాటించరా?: హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం



- ప్రభుత్వ అనుమతులతో జరిపిన నిర్మాణాలపైనా అదే ధోరణా?
- నోటీసులు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా కూల్చివేతలా?
- కోర్టుల్లో ఒకటి చెప్తూ.. బయట మరోలా వ్యవహరిస్తారా?
- జీహెచ్ఎంసీ అధికారాలను హైడ్రాకు ఎలా బదలాయిస్తారు?
- మీ చర్యలను ఎలా సమర్థించుకుంటారు.. హైకోర్టు ప్రశ్నలు
- జీవో 99 జారీపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశం

చెరువుల్లో అక్రమ నిర్మాణాలంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపడుతున్న 'హైడ్రా' తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇతర ప్రభుత్వ శాఖల అనుమతులతో జరిపిన నిర్మాణాలకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఎలా కూల్చుతారని ప్రశ్నించింది. ఆయా నిర్మాణదారులకు నోటీసులు ఇవ్వకుండా, వారి నుంచి వివరణ తీసుకోకుండా కూల్చివేత చర్యలకు పాల్పడటాన్ని ఏవిధంగా సమర్థించుకుంటారని నిలదీసింది.


హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): 'కోర్టుల్లో ఒకటి చెప్తూ బయట మరోలా వ్యవహరిస్తారా?' అంటూ నిప్పులు చెరిగింది. హైడ్రా దూకుడుగా వ్యవహరించడం సబబు కాదని, ఆ నిర్మాణాలు చట్టవిరుద్ధమైనవే అయినప్పటికీ కూల్చివేత చర్యలు మాత్రం చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఉండాల్సిందేనని తేల్చిచెప్పింది. జీవో 99 చట్టపరిధిపై వివరణ ఇవ్వాలని, సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. హైడ్రాను ఏర్పాటుకు సంబంధించిన జీవో 99 చట్టబద్ధతను సవాల్ చేస్తూ హైదరాబాద్ నానక్ రాంగూడకు చెందిన డీ లక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లోని 119/21, 1199/22 సర్వే నంబర్లలో › 9వ పేజీలో

### 24 గంటల్లో మరో అల్పపీడనం › 11

### అదానీ గ్రూప్‌లో స్విస్ ప్రకంపనలు

**స్విట్జర్లాండ్ మనీ లాండరింగ్ కేసులో 2,610 కోట్ల సొమ్ము ఫ్రీజ్**

**అదానీ గ్రూప్ బినామీదేనన్న అనుమానాలు** › 8



# ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లు!

**సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన**

**హోంగార్డుల్లా వాడుకోవాలని పోలీసుశాఖకు సూచన**

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లను వలంటీర్లుగా నియమించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నగర ట్రాఫిక్ వ్యవస్థపై శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేసిన ఆయన.. ట్రాఫిక్ నియంత్రణలో ప్రస్తుతం పోలీసులతో పాటు హోమ్‌గార్డులు పనిచేస్తున్నారని, హోమ్ గార్డుల తరహాలోనే ట్రాన్స్‌జెండర్లను నియమించి, ట్రాఫిక్ నియంత్రణ విధులు అప్పగించాలని తెలిపారు. ప్రతి నెల వారి కి కొంత స్టైపెండ్ చెల్లించాలని, దీంతో వారికి ఉపాధి కల్పించినట్టు కూడా అవుతుందని వెల్లడించారు. వారం, పది రోజులు ట్రాఫిక్ వ్యవస్థపై శిక్షణ ఇచ్చి, ప్రత్యేక యూనిఫాం అందజేయాలని చెప్పారు. అర్హులైన, ఆసక్తి గల ట్రాన్స్‌జెండర్ల వివరాలను సేకరించాలని ఆదేశించారు.

# 'నీట్' డైలమా!




- రాష్ట్రంలో నిలిచిన ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లు
- ఆలిండియా కోటా భర్తీ.. ఆగిన కన్వీనర్ కోటా
- ఆంధ్రప్రదేశ్‌లో నిరాటంకంగా సీట్ల భర్తీ
- కనీసం భరోసా ఇవ్వని హెల్త్ వర్సిటీ, వైద్యారోగ్యశాఖ
- ఒక్క ప్రకటన కూడా విడుదల చేయని ప్రభుత్వం

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): వేల మంది 'నీట్' విద్యార్థులు తమ భవిష్యత్తు ఏమిటో తెలియక ఆగమాగం అవుతున్నా వైద్యారోగ్యశాఖకు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదు. వారికి భరోసా కల్పిస్తూ కనీసం ఒక ప్రకటన కూడా చేయలేని దుస్థితిలో హెల్త్ యూనివర్సిటీ, వైద్యారోగ్యశాఖ ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. స్థానికతను నిర్ధారించడానికి వచ్చిన అడ్డంకులేమిటి? జీవో-33పై ఎందుకు సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది? తదుపరి కార్యాచరణ ఏమిటి? వంటి వివరాలు కూడా ఎందుకు చెప్పలేకపోతున్నాయని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నీట్ అడ్మిషన్లలో భాగంగా దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్ › 12వ పేజీలో

### ఇంజినీరింగ్ సీట్లపై సుప్రీంకోర్టుకు

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం.. ఢిల్లీకి సాంకేతిక విద్యాశాఖ కమిషనర్

మాప్ అప్ కౌన్సెలింగ్ చేపట్టాలన్న హైకోర్టు ఆదేశాలపై అప్పీలు › 12

# కేసు సెటిల్మెంట్‌కు 50 లక్షల డీల్

- **అడ్వాన్స్‌గా 30 లక్షలు అందుకున్న నగర ఏసీపీ!**
- **ఓ చర్చి వివాదంలో సివిల్ కేసు క్రిమినల్‌గా మార్పు**
- **ఉన్నతాధికారుల రహస్య విచారణతో వెలుగులోకి..**



హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ) : ఓ చర్చికి సంబంధించి రెండు గ్రూపుల మధ్య వివాదాన్ని సెటిల్ చేసేందుకు హైదరాబాద్‌లోని ఓ ఏసీపీ రూ.50 లక్షల లంచం ఒప్పందం చేసుకొని, అడ్వాన్స్‌గా రూ.30 లక్షలు తీసుకొని ఉన్నతాధికారులకు పట్టుబడ్డాడు. సెంట్రల్ జోన్‌లోని ఓ చర్చికి సంబంధించిన సొసైటీ, ట్రస్ట్ మధ్య వివాదం నెలకొన్నది. చర్చి యాజమాన్య హక్కుల విషయంలో 2014 నుంచి కోర్టులో సివిల్ వివాదం కొనసాగుతున్నది. ఈ క్రమంలో ఓ నాయకుడు సొసైటీకి మద్దతు తెలిపాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సదరు నాయకుడు ఆ పార్టీ తీర్థం పుచ్చుకొని ప్రత్యర్థి వర్గానికి › 9వ పేజీలో

# మరో 500 కోట్ల అప్పు!

కసరత్తు చేస్తున్న రేవంత్ సర్కార్

17న ఆర్బీఐ నుంచి పొందే ప్రయత్నం

ఈ నెలలో ఇప్పటికే రూ.4,000 కోట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు.. మరో 500 కోట్ల రుణం తీసుకోవడానికి చర్యలు చేపట్టింది. ఈ నెల 17న మరో రూ.500 కోట్ల అప్పు సమీకరించుకొనేందుకు కసరత్తు మొదలుపెట్టింది. 500 కోట్ల › 11వ పేజీలో

### వంటనూనె మంటలు

దిగుమతి సుంకం పెంచిన కేంద్రం › 7

### రైల్లో బాలికపై లైంగిక దాడి

తల్లిలేని సమయంలో అఘాయిత్యం

ప్రయాణికుల దాడిలో నిందితుడి మృతి

హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో ఘటన › 7

### రేప్‌ను ప్రతిఘటించి.. మర్మాంగాలను కోసివేసి

బీహార్ గంగాపూర్ దవాఖానలో నర్సు సాహసం › 7

లైంగిక దాడికి యత్నించిన డాక్టర్‌కు గుణపాఠం